# లోకానికి వెలుగును పంచడానికి యేసు క్రీస్తు జన్మించాడు


మహిళ లతో కలసి కేక్ కట్ చేస్తున్న రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతి..


బైబిల్ సందేశాలను అందచేస్తున్న సిస్టర్ సీ హెచ్ ప్రభావతి..


మహిళా క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మహిళలతో మన్నా చర్చ్ పాస్టరమ్మ సిస్టర్ సీ హెచ్ ప్రభావతి

### ఆ వెలుగులో ప్రజలందరు నడుచుకోవాలి

### మన్నా చర్చ్ ఉమెన్స్ క్రిస్మస్ వేడుకలలో సిస్టర్ సీ హెచ్ ప్రభావతి

బుద్వేల్ , డిసెంబరు 21(నమస్తే ఉదయం): లోకానికి వెలుగును పంచడానికి కన్య మరియ గర్భమందు ఏసుక్రీస్తు జన్మించాడని రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ పాస్టరమ్మ సిస్టర్ సీహెచ్ ప్రభావతి అన్నారు. చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్ అధ్యక్షతన ఆదివారం ఉమెన్స్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. పరిశుద్ధాత్మ ద్వారా కన్య మరియ గర్భమును ధరించి యేసయ్య కు జన్మనిచ్చిన విధానమును గురించి బైబిల్ లో తెలియచేసిన అనేక విషయాలను వివరించారు. దేవుని ఆజ్ఞలను నెరవేర్చుటలో ఎన్నో ఇబ్బందులు వచ్చినా ధైర్యంగా ఉండాలే అనే విషయాలపై అనేక ఉదాహరణలు ఇచ్చారు. క్రైస్తవ్యం అంటే ఆకలితో ఉన్న వారిని ఆదుకోవడం, బీదలను కటాక్షించి వారికి చేయూత నందించడం అన్నారు. దేవుని బిడ్డలైన వారు ద్రాక్ష తోట ను పోలిన వారై ఉంటారని, ఆయన కిష్టమైన వనం గా ఉండటానికి క్రైస్తవులైన వారు సిద్ధ పడి ఉండాలన్నారు. దేవుని వెలుగులో ప్రతి ఒక్కరూ నడచుకోవాలన్నారు. అప్పుడే నిజమైన క్రిస్మస్ జరుపుకున్న వారముగా ఉంటామన్నారు. దేవుని ఆజ్ఞలను పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. ముందుగా సిస్టర్ ఝాన్సీ ప్రార్థన లు చేసారు. మహిళా సభ్యులందరు సంఘ సభ్యురాలు సిస్టర్ సుష్మిత ప్రశాంత్ నేతృత్వంలో క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలను ఆలపించారు. అనంతరం సిస్టర్ మాధవి డానియల్ ధ్యాన కీర్తనలు చదివి వినిపించారు. సిస్టర్ అనిత శ్రీనివాస్ సాక్ష్యం చెప్పి దేవుని మహిమ పరిచారు. వందన సమర్పణ సిస్టర్ అమృత సాయిలు చేశారు. అనంతరం మహిళా సభ్యులందరు చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతి ల తో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.

## రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం'

మొదటి పేజీ తరువాయి...

కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.డిసెంబర్ 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌కు 'ప్రెసిడెంట్స్ కలర్స్' ప్రదానం చేయడం వంటి అధికారిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. తన పర్యటన ముగింపులో భాగంగా రాష్ట్ర ప్రముఖులకు ఈ విందును ఏర్పాటు చేశారు. ఈ ఎట్ హోం కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా పాల్గొన్నారు.






## ఎయిర్ పోర్టు కాలనీలో బర్త్ కేర్ ఆర్కాన్ ఆసుపత్రి నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




శంషాబాద్, డిసెంబర్ 21, (నమస్తే ఉదయం) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ ఎయిర్ పోర్టు కాలనీలా బర్త్ కేర్ హాస్పిటల్, ఆర్గాన్ హాస్పిటల్ లు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. భర్త కేర్ ఆస్పత్రి డాక్టర్ పులిపాటి శశికాంత్ ఆధ్వర్యంలో వైద్య బృందం ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఎయిర్పోర్ట్ కాలనీలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో కాలనీ ప్రజలతో పాటు కోత్వాలు గూడ. హుడా కాలనీ రింగ్ టౌన్. వెంకటేశ్వర కాలనీ. పోర్టు గ్రాండ్ బస్తిల కు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చారు. పిల్లలు. నవజాత శిశువులు. గర్భిణీ స్త్రీలకు సంబంధించిన వైద్య సమస్యలపై పరీక్షలు నిర్వహించి వారిలో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు బీపి. షుగర్. చెవి. ముక్కు. గొంతు వ్యాధులతోపాటు జనరల్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశికాంత్ తో పాటు డాక్టర్ మౌనిక రెడ్డి. డాక్టర్ దీపిక. డాక్టర్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా గోల్డ్ మెడల్ అందుకుంటున్న డాక్టర్ ప్రీతం రెడ్డి


ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో సాధించిన గోల్డ్ మెడల్ తో డాక్టర్ ప్రీతం రెడ్డి తో తల్లిదండ్రులు పి సరళ, సంపత్ రెడ్డి లు

## డాక్టర్ పెండ్లి ప్రీతం రెడ్డికి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరంలో గోల్డ్ మెడల్

కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21(నమస్తే ఉదయం) కరీంనగర్ పట్టణ కేంద్రంలోని ప్రతిమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో వైద్య కోర్సులో డాక్టర్ పి ప్రీతం రెడ్డి గోల్డ్ మెడల్ సాధించారు. ఆదివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా డాక్టర్ ప్రీతం రెడ్డి గోల్డ్ మెడల్ అందుకున్నారు. హనుమకొండ కు చెందిన పెండ్లి సంపత్ రెడ్డి, సరళ దంపతుల ద్వితీయ పుత్రుడు డాక్టర్ ప్రీతం రెడ్డి ప్రతిమ వైద్య కళాశాలలో వైద్య కోర్స్ చదువుతున్నాడు. డాక్టర్ ప్రీతం రెడ్డి తల్లిదండ్రులు పెండ్లి సంపత్ రెడ్డి, సరళ లు తమ కుమారుడు డాక్టర్ ప్రీతం రెడ్డికి గోల్డ్ మెడల్ లభించటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు

## క్రికెట్‌లో రాణిస్తున్న మోజెస్ పాల్ రెడ్డి



బుద్వేల్, డిసెంబరు 21 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన కె మోజెస్ పాల్ రెడ్డి అండర్ 14 క్రికెట్ లో రాణిస్తున్నాడు. గౌతం మోడల్ స్కూల్ లో చదువుతున్న మోజెస్ పాల్ రెడ్డి కి క్రికెట్ పట్ల ఆసక్తి ఉండగా, ఆయన తండ్రి రెవరెండ్ కె సుందర్ పాల్ ప్రోత్సహించి శిక్షణ ఇప్పిస్తున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో పలు మ్యాచ్ లు ఆడిన మోజెస్ పాల్ రెడ్డి ఇటీవల ఆస్ట్రేలియా లో జరిగిన అండర్ 14 క్రికెట్ పోటీలలో కూడా పాల్గొని ప్రతిభ కనబరిచారు. వారం రోజుల క్రితం ఘటకేసర్ లో జరిగిన అంతర్ రాష్ట్ర స్కూల్ క్రికెట్ పోటీలలో పాల్గొన్న మోజెస్ పాల్ రెడ్డి హర్యానా జట్టుపై 25 పరుగులు ఇచ్చి 5 వికెట్ లు తీశాడు. క్రికెట్ లో రాణిస్తున్న మోజెస్ పాల్ రెడ్డి ని కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందనలతో ముంచెత్తారు.



## ఇండియా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం అభినందనీయం

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, డిసెంబర్ 21 (నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యువతలో నైపుణ్యాలను పెంచి వారి స్థాయికి తగ్గట్టుగా ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అల్లంశెట్టి పాపారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ ఎస్ డి రోడ్డు లో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ ఇన్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ కార్యక్రమానికి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ చదువుకున్న ప్రతి యువత ఏదో ఒక వృత్తి నైపుణ్యాన్ని సాధించి జీవితంలో స్థిరపడేలాగా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది అన్నారు. దీనికోసం రేవంత్ రెడ్డి సర్కార్ 54 ఎకరాల్లో రూ. 100 కోట్లు కేటాయించి స్కిల్ యూనివర్సిటీ ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ యూనివర్సిటీకి చైర్మన్గ ఆనంద మహీంద్రా వ్యవహరించడం శుభ పరిణామం అన్నారు. ట్రస్ట్ తరఫున పలువురు విద్యార్థులకు మెడికల్ రంగంలో శిక్షణ ఇచ్చి వారు జీవితంలో స్వయం సమృద్ధిని సాధించేలా చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులను రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ అల్లంశెట్టి కేశవరావు, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా

మొదటి పేజీ తరువాయి...

ఉద్యమం మొదలుపెట్టాక తొలిసారి జోగులాంబ గద్వాల పాదయాత్ర చేశినట్లు కేసీఆర్ తెలిపారు. ఎంతో అధ్యయనం చేశాకే జోగులాంబ- గద్వాల పాదయాత్ర చేశామన్నారు. ఉద్యమం తర్వాత తెలంగాణ ఏర్పాటైందని, తెలంగాణ వెనుకబడ్డ ప్రాంతం కాదు వెనుకకు నెట్టివేయబడ్డ రాష్ట్రమని పదే పదే చెప్పినట్లు గుర్తుకుచేశారు. ఆనాడు పాలమూరులో గంజి కేంద్రాలు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందన్న కేసీఆర్ రాష్ట్రం వచ్చాక ప్రాజెక్టుల పరిస్థితిపై పూర్తి అధ్యయనం చేశామన్నారు. తుమ్మిళ్ల లిఫ్ట్ పూర్తి చేసి ఆర్డీఎస్ ద్వారా జరిగిన నష్టం భర్తీ చేశామన్న కేసీఆర్ భూగర్భజలాల ద్వారా మరో లక్షన్నర ఎకరాల ఆయకట్టు వచ్చిందని పేర్కొన్నారు. పాలమూరు జిల్లాకు 170 టీఎంసీలు తీసుకెళ్లాలన్నది బీఆర్ఎస్ సర్కారు వ్యూహమని, దానిలో భాగంగా చెరువుల లెక్కలు తీసి కేంద్రానికి సమర్పించామన్నారు. తాము పాలమూరు జిల్లాకు 90.81 టీఎంసీలు కేటాయించామన్నారు. పట్టిసీమ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80 టీఎంసీల గోదావరి నీరు వాడుకుంటోందని చెప్పారు. ఆ 80 టీఎంసీలు బచావత్ ట్రైబ్యునల్ ద్వారా ఎగువ రాష్ట్రాలకు ఇస్తామని ఏపీ చెప్పిందని గుర్తుచేశారు. కర్ణాటక, మహారాష్ట్ర చెరో 20 టీఎంసీలు వాడుకుంటుండగా తెలంగాణకు రావాల్సిన 45 టీఎంసీలు పాలమూరుకు వాడుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు.


లోక్ అదాలత్ లో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

## జాతీయ లోక్ అదాలత్ లో 3,110 కేసుల పరిష్కారం..

### పాల్గొన్న న్యాయమూర్తి రాధిక

బుద్వేల్,డిసెంబర్21(నమస్తే ఉదయం) రాజీమార్గమే రాజ మార్గమని,ఒక కేసులో రాజీ పడటం వల్ల ఇరువర్గాలు ఆ కేసులో గెలిచినట్లే అని రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్,ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక అన్నారు.పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ పడదగిన సివిల్,క్రిమినల్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలని రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్,ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక వివరించారు.ఈ నెల17 నుండి 21వరకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయంలో నిర్వహించారు.ఇందులో భాగంగా మొత్తం 3110 కేసులను పరిష్కరించారు.వాటిలో రాజీ పడిన కేసులు126,అడ్మిషన్ కేసులు 249,విద్యుత్ చౌర్యం కేసులు168,డ్రంకన్ డ్రైవ్ కేసులు 2568 పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తులు నీలిమ,నిష్క పాత్రుడు,నరేష్,రత్నకుమారి,శోభ,ఏపిపిలు ప్రవీణ్ నాయక్,సంగీత,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసోజు యాదగిరి,కార్యదర్శి బందయ్య,లోక్ అదాలత్ సభ్యులు,ప్రవీణ్ కుమార్,శ్రీధర్ రెడ్డి,సుదర్శన్,వెంకట్ రెడ్డి,వరప్రసాద్, శ్రీనివాసులు,సుజాత,సుధాకర్ రెడ్డి,శ్రీశైలం,జ్ఞానేశ్వర్ చారి,కోర్టు సిబ్బంది సత్యనారాయణ,రవీందర్, వెంకట రంగారెడ్డి,నరేష్ గౌడ్,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ స్టోర్ గోదాంలో అగ్నిప్రమాదం

బుద్వేల్, డిసెంబర్21(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీరామ హాస్పిటల్ సమీపంలోని అత్తాపూర్‌లోని రాంబాగ్ మారుతినగర్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన ఈ అగ్ని ప్రమాదం గురించి నివేదించారు.శ్రీరామా హాస్పిటల్ సమీపంలోని మెడికల్ స్టోర్ గోడౌన్ షెడ్ లో మంటలు సంభవించాయి.నివాస గృహాలు ఉండడంతో చుట్టుపక్కల ప్రజలు,దుకాణదారులు భయాందోళనకు గురయ్యారు.నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో స్థానికులు సైతం ఆందోళన చెందారు.విద్యుత షార్ట్‌సర్క్యూట్‌తోనే అగ్నిప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫైర్‌ఇంజన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పి మంటలను అదుపులోకి తెచ్చారు.అయితే ఆస్తి నష్టం తప్ప ప్రాణనష్టం జరుగలేదని అగ్నిమాపక అధికారులు తెలిపారు.





## బోడుప్పల్ విల్లో ఓక్స్ మాంటిస్సోరి గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

కూకట్ పల్లి, డిసెంబర్ 21 (నమస్తే ఉదయం) మేడ్చల్ జిల్లా బోడుప్పల్ లో విల్లో ఓక్స్ మాంటెస్సోరి గ్లోబల్ స్కూల్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేడిపల్లి సీఐ ఆర్. గోవింద్ రెడ్డి, నిర్మల్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మనోజ్ కుమార్, డా.శశిధర్ కుమార్, రంజిత్ కుమార్ లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో పిల్లలకు చదువుతో పాటు మానవ సంబంధాలు, సమాజంలో జరుగుతున్న విషయాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. అనునిత్యం మొబైల్ ఫోన్ల వాడకం వల్ల పిల్లల సహజ తెలివితేటలు కోల్పోతున్నారనీ తల్లిదండ్రులు తమ పిల్లలను అనునిత్యం పర్యవేక్షించాలని అన్నారు. పిల్లలకు చదువుతో పాటు సాంస్కృతిక అంశాలు , క్రీడలు , ఆత్మరక్షణ కు సంబంధించిన విషయాలను నేర్పించడం పట్ల విల్లో ఓక్స్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం స్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక , ఆత్మరక్షణ ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. పలు విభాగాలలో ఉత్తమ ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విల్లో ఓక్స్ స్కూల్ డైరెక్టర్ ఏవి. ప్రవళిక, ఏవి, నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ మౌనిక శర్మ తదితరులు పాల్గొన్నారు .

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరులో

# గాంధీ పేరు తొలగించడం ఒక కుట్ర

**డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్**

**జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో నిరసన**

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21(నమస్తే ఉదయం): మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించాలనే తీసుకున్న నిర్ణయం తీవ్రమైన సైద్ధాంతికమైనదని డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ అన్నారు. దీనికి నిరసన గా ఆదివారం జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ధన్వంతి లకావత్ మాట్లాడుతూ గాంధీజీ శ్రమ గౌరవానికి, సామాజిక న్యాయానికి అత్యంత పేదల పట్ల రాజ్యం యొక్క నైతిక బాధ్యతకు ప్రతీక. ఈ పేరు మార్పు బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లకు గాంధీజీ విలువలతో ఉన్న దీర్ఘకాలిక అసౌకర్యం అపనమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని,



గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న డీసీసీ అధ్యక్షురాలు

ప్రజల కేంద్రీకృత సంక్షేమ చట్టంతో జాతిపితకు ఉన్న సంబంధాన్ని చెరిపివేయడానికి చేసిన ప్రయత్నమన్నారు. ప్రతిపాదిత కొత్త బిల్లు ఎంఎన్ఆర్ఈజీఎస్ అందించిన పని హక్కును రద్దు చేస్తుందని, ఇది డిమాండ్ ఆధారిత, చట్ట బద్ధమైన హక్కు స్థానంలో కేంద్రం నియంత్రించే పథకాన్ని ప్రవేశపెడుతుందని, ఇది అమలు చేయగల ఉపాధి హామీని, సార్వత్రిక కవరేజీని ప్రజలకు అత్యంత అవసరమైనప్పుడు పని కల్పిస్తారనే హామీని ఇవ్వదని వాస్తవానికి, పని హక్కును చంపేస్తున్నారన్నారు.. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ తో పాటు జిల్లా ముఖ్య నాయకులు, పీసీసీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకమండలి, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ%-%మండల అధ్యక్షులు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్,మైనార్టీ సెల్, సేవాదళ్ , కిసాన్ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కమిటీసభ్యులు,జిల్లా అధ్యక్షులు, డీసీసీ కమిటీ, పాక్స్ చైర్మెన్, కమిటీ సభ్యులు, డాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, ఆర్టిఏ, దిశా సభ్యులు, తాజా మాజీ జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, పట్టణ వార్డు అధ్యక్షులు, నూతన ,మాజీ సర్పంచులు , సోషల్ మీడియా కన్వీనర్ లు,తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ 8664 కేసుల పరిష్కారం

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21 (నమస్తే ఉదయం)వివిధ ఘటన కేసుల్లో ఇబ్బందులు పడుతున్న కక్షిదారులకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడమే రాజా మార్గమని మొదటి అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. రవికుమార్ పేర్కొన్నారు. గద్వాల కోర్టు ఆవరణలో ఆదివారం హైకోర్టు ఆదేశాల మేరకు చివరి జాతీయా లోక్ అదాలత్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమయం వృధా చేసుకోకుండా కక్షిదారులు ప్రశాంతమైన జీవితం కొనసాగించేందుకు లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజీ కాదగిన కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక వేదిక అన్నారు. లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 8,664 కేసులను పరిష్కరించమని వివరించారు. వాటిలో క్రిమినల్ కేసులు. 8,628 సివిల్ కేసులు ,36 సైబర్ క్రైమ్ కేసులు, 06 బ్యాంకు ఫ్రీ లిటిగేషన్ కేసులు, 01 ఉన్నాయన్నారు. వీటి ద్వారా మొత్తం 204,82,582 రూపాయలు జరిమానగా వసూలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ- ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టి.లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత, అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ డి. ఉదయ నాయక్, అడ్వకేట్ బార్ అసోసియేషన్ నరసింహులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంజన మరియు సీఐ, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది మరియు అడ్వకేట్ బృందం, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు..



## అన్ని గ్రామాల్లో సమానంగా అభివృద్ధి

**గద్వాల ఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21(నమస్తే ఉదయం) గద్వాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేస్తామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గ్రామ సర్పంచ్ లు, వార్డు సభ్యులు ఆదివారం గద్వాల ఎమ్మెల్యే నివాసంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ లను, వార్డు మెంబర్లను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. కేటిదొడ్డి మండలం వెంకటాపురం నుంచి సర్పంచ్ గా గెలుపొందిన శారదమ్మ పద్మారెడ్డి, ఈర్లబండ సర్పంచ్ సువర్ణమ్మ, ధరూర్‌మండలం నీళ్లహల్లి గ్రామ సర్పంచ్ గౌళ్ల రంగారెడ్డి, వాయిలకుంట గ్రామ సర్పంచ్ వెంకటేష్ నాయక్, మల్దకల్ మండలం నీలిపల్లి సర్పంచ్ శ్రీదేవితోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, తదితరులు గద్వాల ఎమ్మెల్యేను కలిసి వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల మాట్లాడుతూ.... మనపై నమ్మకం ఉంచి గ్రామ సర్పంచ్ గా గెలిపించిన ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అలాగే గ్రామ అభివృ ద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు తిమ్మారెడ్డి,వెంకటాపురం గోపి, తిదితరులు ఉన్నారు.

## విప్లవ కమ్యూనిస్ట్ ఉద్యమాలు బలపడాలి

**ప్రముఖ విప్లవ కవి నిఖిలేశ్వర్**

**వంద సంవత్సరాల భారత కమ్యూనిస్ట్ ఉద్యమం అనుభవాలు - గుణ పాఠాలు పుస్తక ఆవిష్కరణ**





జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21 (నమస్తే ఉదయం) : విప్లవ కమ్యూనిస్ట్ ఉద్యమాలు బలపడాలని ప్రముఖ విప్లవ కవి నిఖిలేశ్వర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో భారత విప్లవ ఉద్యమ నిర్మాత దేవులపల్లి వెంకటేశ్వర్ రావు అనుచరుడు జి.సత్య నారాయణ రెడ్డి కలం నుండి రాసిన వంద సంవత్సరాల భారత కమ్యూనిస్ట్ ఉద్యమం అనుభవాలు - గుణ పాఠాలు అనే పుస్తకాన్ని సీనియర్ విప్లవ కార్యకర్త భద్రయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విప్లవ కవి నిఖిలేశ్వర్, డీవీ అధ్యయన కేంద్రం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, స్వతంత్ర జర్నలిస్ట్ పాపారావు, గోలి కృష్ణ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గడ్డం సదానందం, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ (డిఎస్ఓ) పూర్వ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రధాన కార్యదర్శి జేరిపోతుల ఉపేందర్, తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర కార్యదర్శి ఆనంతుల మధు, రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్, ఖమ్మం జిల్లా నుండి కోటేశ్వర్రావు, తెలంగాణ యువజన సంఘము ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు దాసరి శశాంకర్, వీరబోయిన శ్రీను, జక్కుల నరసింహా, కోట యాదిరెడ్డి, ఉద్యమ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పాధి హామీ పథకం పేరు గాంధీజీని తొలగించడం కాంగ్రెస్ చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న డిసిసి రాజీవ్ రెడ్డి

## గాడ్సే ఆరాధకుల కోసమే 'గాంధీ' పేరు తొలగింపు

**గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి**

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21(నమస్తే ఉదయం)గద్వాలమహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగించడం ఆక్షేపణీయమని డీసీసీ జిల్లా అధ్యక్షుడు ఎం రాజీవ్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగించడాన్ని నిరసిస్తు ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీజీ విగ్రహం ముందు డీసీసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకం పేరిట గ్రామాల్లో ఉన్న వారికి ఉపాధి కల్పిస్తున్నారని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మహాత్మాగాంధీ జయంతి ఉపాధి హామి పథకం పేరు మార్చి మహాత్మాగాంధీని కించపర్చడం సరైంది కాదన్నారు. 20 ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంటు ఏకాభిప్రాయంతో ఆమోదించిన విషయాన్ని గుర్తుచేశారు. అదో విప్లవాత్మకమైన అడుగు అని.. అత్యంత పేదలు, అణగారిన వారి జీవితాలకు ఉపాధి మార్గంగా నిలిచిందన్నారు. వలసలు ఆగిపోవడమే కాకుండా, ఉపాధికి హామీ ఇచ్చిందన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా తీసుకొచ్చిన ఆ పథకాన్ని మోదీ ప్రభుత్వం అణచివేసిందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వ తీరు సమాఖ్య వ్యవస్థపై ప్రత్యక్ష దాడిగా ఉందని, 60:40 నిధుల నిష్పత్తిని తెరపైకి తె చ్చి ఉద్దేశపూర్వకంగా పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నదని ధ్వజమెత్తారు. కొత్త నిబంధనతో రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్ణయం పేదలకు పని కల్పించే పథకాన్ని దెబ్బతీయడమేని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రాలకు రాజ్యాంగం కల్పించిన స్వయంప్రతిపత్తిని కాలరాస్తున్నదని మండిపడ్డారు.బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, యధావిధిగా మహాత్మాగాంధీ పేరును కొనసాగించాలని, లేకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలి

**మధ్యాహ్న భోజన పథకం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి**

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21(నమస్తే ఉదయం): జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధిగారి పింకేశ్ కుమార్ ,ఐ,ఏ,ఎస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ధర్మకంచ ప్రాంగణంలో వివిధ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న కుక్-కమ్-హెల్పర్స్‌కు వంటల పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన కుక్-కమ్-హెల్పర్స్ ఉత్సాహంగా పాల్గొని, ఆహార భద్రత, పరిశుభ్రత, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ పోషక విలువలు గల రుచికరమైన వంటకాలను సిద్ధం చేశారు. ప్రతి మండలం నుంచి వచ్చిన సభ్యులు తమ ప్రత్యేకతను చాటే విధంగా వివిధ రకాల కూరగాయలతో సృజనాత్మకమైన వంటలను



వంటల పోటీలో విజేతలకు బహుమతుల ప్రదానం

అక్కడికక్కడే తయారు చేశారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ధర్మకంచ విద్యార్థులు వండిన ఆహార పదార్థాలను రుచి చూసి విజేతలను ఎంపిక చేయడం విశేషం. పోటీల ఫలితాలలో మొదటి స్థానం : లక్ష్మి, రెండవ స్థానం : సుజాత, మూడవ స్థానం : హాసియ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమానికి మధ్యాహ్న భోజన పథకం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి శంకర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ధర్మకంచ ప్రధానోపాధ్యాయులు యం. కనకయ్య, ఇన్‌చార్జి ఉమాదేవి, నళిని (ఆపరేటర్), ప్రశాంత్ తదితర సిబ్బంది ఈ కార్యక్రమం విజయవంతానికి విశేషంగా కృషి చేశారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలనే లక్ష్యంతో ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు.



క్రైస్తవులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మాజీ జెడ్ పి టి సి పొగాకు విశ్వేశ్వర్

## ఏసుప్రభువు చూపిన శాంతి,త్యాగం, ప్రేమ మార్గాలు ప్రతి ఒక్కరు ఆచరించాలి

**మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వశ్వర్**

కొత్తకోట, డిసెంబర్ 21 (నమస్తే ఉదయం) ఏసుప్రభువు చూపిన శాంతి, త్యాగం,ప్రేమ మార్గాలు ప్రతి ఒక్కరు ఆచరించాలని మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ అన్నారు.ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంబి సీయోను చర్చిలో జరిగిన మినీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కొత్తకోటలో మున్సిపాలిటీ పరంగా తాము నిధులు కేటాయించి చర్చిలను అభివృద్ధి చేశామని..ప్రస్తుత పాలకులు కూడా ఎమ్మెల్యే,ఎంపీ నిధుల నుండి డబ్బులు కేటాయించి అభివృద్ధి చేయాలని మాజీ జడ్పి టీసి పొగాకు విశ్వశ్వర్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏసుప్రభువు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయని.. శాంతి,త్యాగం,ప్రేమ ఏసుప్రభువు చూపించిన మార్గాలు అని..వాటిని ప్రతి ఒక్కరు ఆచరించి ఏసుప్రభువు ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి ,ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,మాజీ కౌన్సిలర్ పద్మ అయ్యన్న,మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కిరణ్ మాదిగ,మంద ప్రశాంత్ తో పాటు వివిధ పార్టీల నేతలులి పాల్గొన్నారు.




క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ లతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఏసుప్రభు బోధనలలో ప్రేమ, క్షమాపణ, కరుణ : ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, డిసెంబర్ 21 (నమస్తే ఉదయం) ప్రపంచంలోనే ప్రజల ఆరాధ్య దైవం యేసు క్రీస్తు అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని యం.బి సీయోను సంఘం లో మినీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల కు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏసుప్రభు బోధనల లో ప్రేమ, క్షమాపణ, కరుణ ను బోధించారని ఆయన ప్రపంచానికి శాంతి దూతగా, ప్రదాతగా, ఈ లోకంలో అవతరించాడని చెప్పారు. చర్చి అభివృద్ధిలో నా సహకారాలు ఉంటాయని తక్షణమే అభివృద్ధి కొరకు ఐదు లక్షల రూపాయలు లను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,పాస్టర్ మేన్నో సైమన్, చైర్మన్ భాస్కర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,బోయేజ్,కృష్ణారెడ్డి, పి విశ్వేశ్వర్, చెన్నకేశవరెడ్డి, పద్మ అయ్యన్న, వేముల శ్రీనివాసరెడ్డి, గాడీల ప్రశాంత్, మీషేక్, ప్రేమదానం, సుభాష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.




## జాతీయస్థాయి కరాటే పోటీలలో బంగారు పతకాలు సాధించిన కొత్తకోట విద్యార్థులు

కొత్తకోట, డిసెంబర్ 21( నమస్తే ఉదయం) ఆదివారం హైదరాబాద్ మౌలాలి లోని లక్ష్మీనరసింహ కళ్యాణ మండపంలో నిర్వహించిన మొదటి జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 1000,మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు కొత్తకోటకు చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ చెందిన విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు, వెండి పథకాలు, సాధించారు. ఈ విద్యార్థులందరూ సీనియర్ కరాటే మాస్టర్ ఎండి ఇంతియాజ్ దగ్గర శిక్షణ తీసుకుంటున్నట్లు ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. వీరిలో అండర్ 9 సంవత్సరాల కుమ్మితే విభాగంలో పి అయాన్ రెడ్డి బంగారు పతకం అండర్ 14 సంవత్సరాల కుమ్మితే విభాగంలో వేణు బంగారు పతకం అదేవిధంగా జూనియర్ బ్లాక్ బెల్ట్ విభాగంలో ఎం విజయ్ కుమార్ వెండి పతకం సాధించారు. ఈ గెలపొందిన విద్యార్థులందరికీ ముఖ్యఅతిథిగా విచ్చేసిన తులసి విద్యార్థులకు పథకాలు అందించి అభినందించారు.


# గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చొద్దు: తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మేడ్చల్ సర్కిల్ ) డిసెంబర్ 21 ( నమస్తే ఉదయం ):- గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరున మార్చవద్దని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం పి పి సి సి అధ్యక్షుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ తాసిల్దార్ కార్యాలయం ముందు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చొద్దని అన్నారు. మహాత్మ పేరు తొలగించి ఉపాధి చట్టం ఉసురు తీయొదన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ( ఎంజిఎన్ఆర్ఈజీఎస్ )పేరును మార్చాలన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నిరసన చేపట్టామన్నారు. గ్రామీణ పేదల చెమటతో నడిచే చారిత్రాత్మక ఉపాధి పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం గాంధీజీకి మాత్రమే కాదు, దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు చేసిన ఘోర అవమానమని మండిపడ్డారు.ఇప్పటికే ఈ పథకానికి నిధులు తగ్గించడం, బకాయిలు పెంచడం, పెంచడం,పనిదినాల్లో కోతలు విధించడం ద్వారా గ్రామీణ ఉపాధి హక్కును బలహీనపరుస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు రాజకీయ



ద్వేషంతో మహాత్మా గాంధీ పేరు తొలగించాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ సంకల్పంతో గ్రామీణ పేదలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు గణనీయంగా తగ్గాయని, నిరుపేద కుటుంబాలకు జీవనాధారం కలిగిందని చెప్పారు. మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే గ్రామీణ భారతానికే అవమానమని, ఇది గ్రామీణ ఉపాధి హక్కును నిర్వీర్యం చేసే కుట్రగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్చార్జీలు కోలన్ హనుమంత్ రెడ్డి మందమల్ల పరమేశ్వర్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్ జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, ఓబీసీ సెల్ అధ్యక్షులు రవి ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్, సేవాదళ్ అధ్యక్షులు షఫీఉద్దీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్ అన్ని నియోజకవర్గాల ఏ %ఆ% బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, కార్పొరేషన్ డివిజన్ అధ్యక్షులు, మాజీ మేయర్లు, మాజీ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, ఎస్సీ, బీసీ, మైనార్టీ, ఎస్టీ, సేవాదళ్ విభాగాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

## ఈ నెల 25 నుంచి 28 వరకు కుస్తీ పోటీలు



బుద్వేల్ డిసెంబరు 21 (నమస్తే ఉదయం) : ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు రాంబాగ్ దేవాలయాల మైదానంలో సర్దార్ వల్లభాయి పటేల్ కేసరీ రాష్ట్ర స్థాయి 71వ కుస్తీ పోటీలను నిర్వహించనున్నట్లు అత్తాపూర్ జేబీ ఫిట్నెస్ జిమ్ నిర్వాహకులు గొరిగె రాజు పహిల్వాన్ తెలిపారు. మల్ల యుద్ధాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం మహిళలు, పురుషులు, య వకుల కోసం రాంబాగ్ మైదానంలో కుస్తీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర కేసరి బి. సంతోష్ లాల్ యాదవ్, హింజా బిన్ ఓమర్ (జాఫర్ భాయ్), జి.శ్రీనివాస్ యాదవ్, మల్లయ %జీ%ద్ధం అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె యాదయ్య, కార్యదర్శి ఎస్ పాండు, చైర్మన్ అంజనేయులు, గొల్లకిడికి జై భవానీ వ్యాయమశాల కు చెందిన ఐ అర్జున్ పహిల్వాన్ యాదవ్, పోటేల్ శ్రీనివాస్ యాదవ్, బీజేపీ చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి, నాయకులు వై. శ్రీదర్, ఎం కొమురయ్య, షాబాద విజయ్ కుమార్ ల సహకారం, ప్రోత్సాహంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుస్తీ వీరులు ఈ పోటీలలో పాల్గొని విజయ వంతం చేయాలన్నారు.

## మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడం సమంజసం కాదు

### టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్..

### మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేదలకు కూలీలకు భరోసా



మొయినాబాద్, డిసెంబర్ 21(నమస్తే ఉదయం)ఉపాధి ఆమె పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పేదల ఉపాధిని తీసేందుకే పేరు మారుస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో గాంధీజీ పేరును మారుస్తూ కేంద్ర సర్కారు తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ కాంగ్రెస్ మండిపాటు తప్పదని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజిత్ నగర్ గ్రామం చౌరస్తాలో గల మహాత్మా గాంధీ విగ్రహం ఎదురుగా ఏఐసీసీ పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆమెన భీమ్ భరత్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి స్పోర్ట్ పర్సన్ గౌరీ సతీష్ ల అధ్యక్షతన వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు టీపీసీసీ ఆందోళన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ కార్యక్రమం ఆదివారం అజీజ్ నగర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముందుగా మాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గాంధీజీ పేరును చరిత్ర పూటలో కలిపి కుట్రలు చేస్తున్నారని అన్నారు గాంధీజీ పేరు ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం అంతర్జాతీయ స్థాయిలో బాబూజీ ని అవమాన పరచడమే కాకుండా తగిన విలువలు తగ్గిస్తున్నారని పేర్కొన్నారు గాంధీజీ పేరు మారిస్తే అంతర్జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ధర్నాలు ఉద్యమాలు చేపట్టడం ఖాయమని వారు పేర్కొన్నారు అనంతరం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ భరత్ తెలంగాణ రాష్ట్ర హెూప్ పర్సన్ అధికార ప్రతినిధి గౌరి సతీష్ లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానికి కాంగ్రెస్పై దుమ్ము ఎత్తిపోసే ధైర్యం లేదని హెచ్చరించారు ఏది దొరకకపోవడంతో చివరకు కొనసాగుతున్న పేదల కూలీల పనుల పేరు గాంధీజీ అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడం ఎంతవరకు సిగ్గుచేటు తెలుసుకోవాలని సూచించారు ఇప్పటికైనా ఇలాంటి పనికిమాలిన పిల్లర్ మార్చడం మానుకొని పేదల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి స్పోకషన్ గౌరీ సతీష్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ ఏఐసిసి సెక్రెటరీ చర్ల వంచి చందర్ రెడ్డి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త జైపాల్ రెడ్డి అజిత్ నగర్ గ్రామ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి మండల అధ్యక్షుడు మా అన్నయ్య సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

చేవెళ్ల ఎమ్మెల్యే రాకపోవడంతో చర్చించుకున్న నాయకులు...

ఆదివారము మండల పరిధిలోని అజిత్ నగర్ గ్రామంలో జరిగిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిర్వహించిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో సేవలు ఎమ్మెల్యే కాల యాదయ్య రాకపోవడంతో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు నాయకులు చర్చించుకున్నారు ఆలోచనలో మాట్లాడుకుంటూ ఉండడంతో సభ ముందు ఉన్న నాయకుల్లో ఆలోచనలో ఉన్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సాధిస్తా:రాజ్ జితేంద్రనాథ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 21 ( నమస్తే ఉదయం ):- మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తానని స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. ఆదివారం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మచ్చ బొల్లారం డివిజన్లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు. కౌకూర్ భరత్ నగర్ ధరణి ఎంక్లేవ్, మల్లికార్జున నగర్ లో 50 లక్షల వ్యయంతో డ్రైనేజ్ పనుల ను శంకుస్థాపన చేశామన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ ను అభివృద్ధి పరచటంలో ప్రత్యేక దృష్టి కొనసాగుతున్నదని ఇప్పటికే మైనంపల్లి హనుమంతరావు సహాయ సహకారాలతో అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సూర్య, వెంకటరత్నం, చంద్రయ్య, ప్రవీణ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, తివారి, అశ్విని మహిపాల్ రెడ్డి, నిఖిల్ , సందీప్, మహేశ్వరి , సరిత, స్వాతి, అశ్విని, చందన, స్రవంతి, తేజ స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, లడ్డు, స్వామి , శ్రీశైలం యాదవ్, వెంకటేష్, రాము, రాజేందర్ ఆనంద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్లోని అన్ని కాలనీలను అభివృద్ధి చేస్తా: బండారి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( చిలుకానగర్ డివిజన్ ) డిసెంబర్ 21 ( నమస్తే ఉదయం ):- చిల్కానగర్ డివిజన్లోని అన్ని కాలనీలను అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చిలుక నగర్ డివిజన్లోని పలు కాలనీల అభివృద్ధికై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ లు కలిసి అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిలుక నగర్ డివిజన్లోని అన్ని కాలనీలను అభివృద్ధి చేస్తానని ఉన్నారు. డివిజన్ అభివృద్ధికి 1 కోటి 79 లక్షల రూపాయల నిధులతో పనులను చేపట్టామని చెప్పారు. నియోజకవర్గంలో అన్ని డివిజన్ల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని ఆయన నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర పోలీస్ అకాడమీలో ప్రపంచ రెండవ మెడిటేషన్ డే..

### పాల్గొన్న అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్

రాజేంద్రనగర్,డిసెంబర్21(నమస్తే ఉదయం) ధ్యానం మానసిక ఉల్లాసంతో పాటు జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ అన్నారు.ప్రపంచ రెండవ మెడిటేషన్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీస్ అకాడమీలో ధ్యాన కార్యక్రమం నిర్వహించారు.ప్రపంచ రెండవ మెడిటేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో శిక్షణార్థులకు ధ్యాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి శ్రీనివాసన్ మాట్లాడుతూ...ధ్యానం మనిషి శారీరక,మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడడమే కాకుండా ప్రపంచ శాంతి సాధనకు సమర్థవంతమైన మార్గమని తెలిపారు.ముఖ్యంగా పోలీస్ వృత్తిలో నిరంతర ఒత్తిడితో పనిచేసే అధికారులు ధ్యానాన్ని నిత్యజీవితంలో భాగంగా చేసుకుంటే,వృత్తిపరంగా మరింత సమర్థవంతంగా,సమతుల్యంగా విధులు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.అకాడమీ డైరెక్టర్ అభిలాషబిస్ట్ ఆహ్వానం మేరకు ట్రైనీ డీఎస్పీలకు ఈ ధ్యాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అవుట్డోర్ అసిస్టెంట్ డైరెక్టర్లు భరత్,రమణ,ఇండోర్ డీఎస్పీలు ఆదూరి శ్రీనివాసరావు,టి.శ్రీనివాసరావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్,ఫణి,క్వార్టర్ మాస్టర్ శ్రీనివాసరావు,ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.మొత్తం 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలు అకాడమీ ఫుట్బాల్ గ్రౌండ్ నిర్వహించిన ఈ ధ్యాన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో అకాడమీ తరఫున ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు శ్రీనివాసన్,శ్రావణ్,స్రవంతిలకు వారి సేవలను గుర్తించి మెమెంటోలు ప్రదానం చేశారు.ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి,శిక్షణార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గోవుల సంరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం

### ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### బీరంగూడ గోశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, డిసెంబర్ 21 (నమస్తే ఉదయం): గోవుల సంరక్షణ కోసం బీరంగూడ లోని గోశాల చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్వహించిన గోశాల 15వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోవులకు ప్రసాదాలు తినిపించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్, గోశాల నిర్వాహకులు దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మైత్రి విల్లాస్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

## మైత్రి విల్లాస్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, డిసెంబర్ 21 (నమస్తే ఉదయం): అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట మైత్రి విల్లాస్ కాలనీలో ఆదివారం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లను అతి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, శ్రీకాంత్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జ్ఞానేశ్వర్, కాలనీ అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి అడికె మహేందర్

## మల్లికార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

రాజేంద్రనగర్,డిసెంబర్21(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడలోని శ్రీ మల్లికార్జుననగర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సరంలో పాలకవర్గం పని చేయనున్నట్లు అడికె మహేందర్ తెలిపారు.ఆదివారం మల్లికార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమావేశమైన 2026 క్యాలెండర్ ను అడికె మహేందర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మల్లికార్జుననగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సరంలో ఈ మేరకు అసోసియేషన్ సభ్యులు పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహేందర్ సింగ్ ఠాగూర్,జ్ఞానేశ్వర్,సోమశేఖర్,అడికే భరత్ కుమార్,కిషన్ సింగ్,ఆంజనేయులు, శ్రీనివాస్,అంబదాస్ రెడ్డి,రామకృష్ణ,అడికే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి కటాక్షం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి: పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మల్లాపూర్ డివిజన్ ) డిసెంబర్ 21 ( నమస్తే ఉదయం ):- అయ్యప్ప స్వామి కటాక్షం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ డివిజన్ నరసింహనగర్ కాలనీ లో విక్రమాదిత్య స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కటాక్షం నియోజకవర్గ ప్రజలందరిమీద వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కప్పర సాయి గౌడ్, ఎస్ వి కిట్టు, టిల్లు ముదిరాజ్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, జానీ చారి, లడ్డు, ఫిరోజ్ ఖాన్, ప్రభు, హరీష్, వినీష్ యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733